క్లుప్తంగా

నేడు కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన

దాబాగార్డెన్స్ : ఉత్తరాంధ్ర కల్పవల్లి, విశాఖ వాసుల ఆరాధ్యదైవం కనకమహాలక్ష్మికి 108 స్వర్ణ పుష్పాలతో మంగళవారం అష్టదళ పద్మారాధన నిర్వహించనున్నారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.1,116 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలి. వివరాలకు 0891–2711725, 2566514 నంబర్లకు ఫోన్ చేయవచ్చు. భక్తులు యూనియన్ బ్యాంక్ అకౌంట్ నంబరు 060810011006681 టౌన్‌కొత్తరోడ్డు బ్రాంచ్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్ 0806081కు ఆన్‌లైన్ పేమెంట్ చేసి, పేరు, గోత్రం తెలిపితే వారి పేరిట పూజ నిర్వహిస్తారు.

జీవీఎంసీ స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

- జోన్–4 కమిషనర్‌కు కంప్లైంట్ చేసిన 33వ వార్డు మాజీ కార్పొరేటర్ పచ్చిరిపల్లి లక్ష్మీరాము

అల్లిపురం : జీవీఎంసీ 33వ వార్డు పరిధి ఎంజీఎం హైస్కూల్ వెనుక వాటర్ ట్యాంక్ వద్ద సుమారు వెయ్యి గజాల స్థలాన్ని ఎవరో ఆక్రమించుకుని రేకుల షెడ్డు నిర్మిస్తున్నారని వార్డు మాజీ కార్పొరేటర్ పచ్చిరిపల్లి లక్ష్మీరాము జోన్–4 జెడ్సీకి ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని పేర్కొన్నారు. రాత్రి సమయంలో షెడ్ నిర్మాణం చేపడుతున్నారని దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. విలువైన ప్రభుత్వ స్థలానికి ఆక్రమణదారుల నుంచి రక్షణ కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

మొబైల్ మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు



మజ్జిగ పంపిణీ చేస్తున్న డాక్టర్ జహీర్ అహ్మద్

దాబాగార్డెన్స్ : స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మొబైల్ మజ్జిగ చలివేంద్రాన్ని సంస్థ అధ్యక్షుడు డాక్టర్ సీఎంఏ జహీర్ అహ్మద్ ప్రారంభించారు. రద్దీగా ఉన్న జగదాంబ సెంటర్, పూర్ణామార్కెట్, జిల్లా పరిషత్ జంక్షన్‌లో ఈ మొబైల్ చలివేంద్రం ద్వారా 2 వేల మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జహీర్ అహ్మద్ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందున వివేకానంద సంస్థ మొబైల్ చలివేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రజల ఉపశమనానికి మజ్జిగ అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సభ్యులు, ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీనివాస కల్యాణోత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు

మురళీనగర్: కప్పరాడ ఎన్‌జీజీవోస్ కాలనీలో వెలసిన వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయంలో 22వ వార్షికోత్సవాల్లో భాగంగా శ్రీనివాసుడి కల్యాణోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19న ఉత్సవాలు ప్రారంభమై 23తో ముగుస్తాయన్నారు. 19న ఉదయం 5 గంటలకు వైభవుడికి సుప్రభాత సేవ, ప్రాతఃకాలార్చన, బాలభోగం, మంగళాశాసనం, విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, ఋత్విక్‌వ్వరణ, రక్షాసూత్రబంధన, మృత్సంగ్రహణం, అంకురార్పణ, పతాక ప్రతిష్ఠ, విశేష హోమాలు, మహానివేదన, మంగళాశాసనం, నిర్వహిస్తారు. సాయంత్రం 5 గంటలకు ఎదురు సన్నాహ ఉత్సవం అనంతరం 6 గంటలకు శ్రీవారి కల్యాణం చేస్తామని చెప్పారు. 20వ తేదీన ఉదయాస్తమాన సేవలతోపాటు 9 గంటలకు లక్ష మల్లెలతో అర్చన, సాయంత్ర 5 గంటలకు సదస్యోత్సవం నిర్వహిస్తారు. 21న ఉదయం 9 గంటలకు శ్రీవారికి చక్రస్నానం, వసంతోత్సవం, సాయంత్రం 6 గంటలకు ఊంజల్ సేవ, 22న ఉదయం తిరువీధి మహోత్సవం, 23న ఉదయం 6 గంటలకు వైభవుడికి పౌర్ణమి పంచామృతాభిషేకం అనంతరం సర్వాంగ వజ్రకవచంతో శ్రీవారి దర్శనం, 25న మధ్యాహ్నం నారాయణ సేవ(అన్నదానం) కార్యక్రమం జరుగుతుంది.

ఆస్పత్రుల వరం.. ఆరోగ్యభాగ్యం

డెవలప్‌మెంట్ వాచ్



ఆధునికీకరించిన కేజీహెచ్ క్యాజువల్టీ విభాగం

- రూ. కోట్ల నిధులతో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం
- ప్రజలకు ఉచితంగా పరీక్షలు, మందులు, వైద్య సేవలు

దాబాగార్డెన్స్ : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత దక్కుతోంది. పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేస్తోంది.

నియోజకవర్గ పరిధిలో ఎక్కడికక్కడ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయినిగా గుర్తింపు పొందిన కింగ్‌జార్జ్ ఆస్పత్రి, ప్రభుత్వ విక్టోరియా (ఘోషాస్పత్రి)లను కార్పొరేట్ స్థాయిలో ఆధునికీకరించారు. ఇందుకు గాను రూ.500 కోట్లు వెచ్చించారు. వార్డుల్లో ఏసీలు, మోడ్రన్ టాయ్‌లెట్లు, మల్టీస్టోరీడ్ బ్లాక్, క్రిటికల్ కేర్ బ్లాక్, రోజుకొక కలర్ బెడ్ షీట్, ఆర్‌వో ప్లాంట్, మోడ్రన్ మార్చురీ, ఓపీ కౌంటర్ల మోడరనైజేషన్, క్యాజువల్టీ బ్లాక్ అభివృద్ధి, ఎమర్జెన్సీ ఆపరేషన్ థియేటర్ల ఆధునికీకరణ, ఆస్పత్రి పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, లెటెస్ట్ టెక్నాలజీతో ఎంఆర్ఐ, సిటీస్కాన్స్, సీఎస్ఆర్, కరోనా, క్యాన్సర్ బ్లాక్ నిర్మాణాలు, మెడికల్ కళాశాల విద్యార్థులకు ప్రత్యేక హాస్టళ్ల నిర్మాణం, ఆస్పత్రుల్లో రోడ్లు, ప్రధాన ద్వారం వద్ద వందేళ్ల చరిత్ర గల ఆస్పత్రిగా ఆర్చి నిర్మాణం, మరీ ముఖ్యంగా రోగులు, వారి సహాయకులకు వెయిటింగ్ హాళ్ల నిర్మాణాలు జరిగాయి. ఇదిలా ఉండగా కేజీహెచ్, ఇతరత్ర పెద్ద ఆస్పత్రులు ఉన్నప్పటికీ ప్రజలకు ఉచిత వైద్యం మరింత చేరువ చేసే లక్ష్యంగా రూ.10 కోట్లతో 4 వైఎస్సార్ అర్బన్ క్లినిక్‌లు ఏర్పాటు చేశారు. 27వ వార్డు దొండపర్తి, 34వ వార్డు కొబ్బరితోట, 36వ వార్డు రంగిరీజువీధి, 37వ వార్డు జబ్బర్‌తోట (రెల్లివీధి)లో వైఎస్సార్ అర్బన్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రజల ముంగిటకే ఆరోగ్య సేవలను తీసుకొచ్చారు.



బురుజుపేట (రంగిరీజువీధి)లో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం



కేజీహెచ్‌లో నిర్మించిన సీఎస్సార్, క్యాన్సర్ బ్లాక్



దొండపర్తిలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం

వెంకటేశ్వరమెట్ట ప్రజల సమస్య పరిష్కారానికి కృషి



వాసుపల్లిని కలిసిన వెంకటేశ్వరమెట్ట హౌస్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు

అల్లిపురం : వెంకటేశ్వరమెట్ట నివాసుల ప్రధాన సమస్యను మళ్లీ మన ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే పరిష్కరిస్తామని నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ హామీ ఇచ్చారు. ఇప్పటికే దేవదాయ శాఖకు పెదగంట్యాడలో భూమి కేటాయించామన్నారు. ఎన్నికల కోడ్ వల్ల ఈ అంశం వాయిదా పడిందన్నారు. ఈ మేరకు శ్రీ వెంకటేశ్వరమెట్ట హౌస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం సాయంత్రం వాసుపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ మద్దతు తెలిపారు. వాసుపల్లిని కలిసిన వారిలో సొసైటీ గౌరవాధ్యక్షుడు శరగడం మోహనరావు, అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్, కార్యదర్శి భీశెట్టి శ్రీను, కోరిబిల్లి శ్యామ్, చింతల అప్పారావు, సూరిశెట్టి శ్రీను, కణితి బ్రహ్మం, కొడమంచిలి శ్రీను తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే విశ్వబ్రాహ్మణులకు న్యాయం



వాసుపల్లి గణేష్‌కుమార్‌ను సత్కరిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు

- ఆత్మీయ కలయికలో వాసుపల్లి



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణులు

అల్లిపురం : పాదయాత్రలో ప్రజల సమస్యలు తనవిగా భావించి అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. 38వ వార్డులో విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ భవన్‌లో సోమవారం సాయంత్రం జరిగిన విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ కలయికలో వాసుపల్లికి కుల సంఘం పెద్దలు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో వాసుపల్లి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు వైఎస్సార్‌సీపీతోనే న్యాయం జరుగుతుందన్నారు. వారు కోరుకునే విధంగా హామీలు నెరవేరేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్లమెంట్ నియోజకవర్గానికి పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీతో పాటు, తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పెదగాడ బాబ్జి, పాటోజు ప్రసాద్, పెద బాబు, గురజాపు రవి, కోసూరు సురేష్, అర్జున్ ప్రసాద్, మురళి, రాము, సత్యానంద్, శివాజీ, జుత్తాడ చంద్రరావు, అప్పారావు, కోసూరి కిరణ్, అధిక సంఖ్యలో విశ్వ బ్రాహ్మణులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు



పార్టీలో చేరిన ఆటో డ్రైవర్లతో వాసుపల్లి గణేష్‌కుమార్



పార్టీలో చేరిన 36వ వార్డు జనసేన యువకులతో వాసుపల్లి గణేష్‌కుమార్

అల్లిపురం : వైఎస్సార్‌సీపీలోకి పలు పార్టీల నాయకులు, వివిధ సంఘాల సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చి చేరుతున్నారు. వారికి దక్షిణ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పార్టీలో చేరిన డాల్ఫిన్ ఆటో స్టాండ్ డ్రైవర్స్..

బీసీహెచ్ అప్పారావు ఆధ్వర్యంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్‌వెస్లీ సమక్షంలో సుమారు 30 మంది పార్టీలో చేరారు. వారికి వాసుపల్లి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఎస్.శ్రీనివాసరావు, పి.రమణ, సీహెచ్ రాము, బి.అప్పారావు, బి.త్రినాథ్ తదితరులు ఉన్నారు.

36వ వార్డు నుంచి..

వార్డు వైఎస్సార్‌సీపీ నాయకుడు అశోక్ ఆధ్వర్యంలో 36వ వార్డు జనసేన నాయకులు 30 మంది పార్టీలో చేరారు. వారికి వాసుపల్లి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జనసేన యువత చిన్న, గౌతమ్, దీపక్, నవీన్, పవన్ ఉన్నారు.

మండే ఎండలు

- భయపెట్టిన ఉష్ణతాపం
- బయటికి రావడానికి వణికిన జనం



నిర్మానుష్యంగా ప్రభుత్వ ఉమెన్స్ కాలేజీ రోడ్డు



ఎండకి సందడి లేని ఆర్టీసీ కాంప్లెక్స్ సిటీ బస్టాప్



వెలవెలబోతున్న సంగం శరత్, డైమండ్ పార్క్ రూట్

దాబాగార్డెన్స్ : భానుడు భగభగమన్నాడు. ప్రజలను హడలెత్తించాడు. నిప్పులు కురిపించి బెంబేలెత్తించాడు. సోమవారం ఉదయం నుంచే భానుడు తన ప్రతాపం చూపాడు. దీంతో ప్రజలు బయటికి రావడానికి కూడా వణికిపోయారు. మండుటెండను తట్టుకోలేక రోడ్డు మీద ఎవరూ కనిపించలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో పనులపై బయటికి వెళ్లాల్సి వచ్చిన వారు నానా అవస్థలు పడ్డారు. గొడుగులు, ముసుగులు వేసుకుని రాకపోకలు సాగించారు. మొత్తం మీద భానుడి ప్రతాపానికి జన సంచారం కానరాలేదు. దాంతో రోడ్లన్నీ బోసిపోయాయి. వ్యాపారాలు సాగక చిరు వ్యాపారులు డీలా పడ్డారు. రోజంతా ఇంటిపట్టున ఉన్న జనం కాస్త చల్లబడ్డాక బయటకు వచ్చారు.

నిప్పుల కొలిమి..

వారం.. పది రోజులుగా ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో వృద్ధులు, చిన్నారులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఎండ వేడిమి తట్టుకోలేక వృద్ధులు వడదెబ్బకి గురవుతున్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ఉక్కపోతతో ఇక్కట్లకు గురవుతున్నారు.

కుటుంబం చెంతకు వృద్ధురాలు



మనవడు సురేష్‌కు వృద్ధురాలిని అప్పగిస్తున్న జ్యోతిర్మయి

అల్లిపురం : తల్లిని ఆస్పత్రికని తీసుకెళ్లి వృద్ధాశ్రమంలో చేర్పించిన ఒక కుమార్తె కన్నతల్లినే మోసం చేసింది. ఇది గ్రహించిన ఆ తల్లి అక్కడి నుంచి బయటపడింది. వివరాల్లోకి వెళ్తే.. 66 ఏళ్ల వృద్ధురాలు సామ్రాజ్యాన్ని ఆమె చిన్న కుమార్తె వైద్య పరీక్షల కోసం ఆస్పత్రికి తీసుకెళ్తున్నట్లు చెప్పి గుంటూరులోని వృద్ధాశ్రమంలో చేర్పించింది. అక్కడ ఉండటం ఇష్టం లేని సామ్రాజ్యం వారితో గొడవ పడి విశాఖ వచ్చేసింది. ఆర్టీసీ కాంప్లెక్స్‌లో తిరుగాడుతున్న వృద్ధురాలిని గుర్తించిన టూటౌన్ పోలీసులు ఆమె వివరాలు సేకరించి టీఎస్ఆర్ కాంప్లెక్స్‌లోని ఏయూటీడీ నిరాశ్రయ వసతి గృహంలో చేర్పించారు. అక్కడ ఆమెకు వైద్యం అందజేశారు. తన పెద్ద కూతురు లక్ష్మి, అల్లుడు చంద్రరావు పెదజాలరిపేటలో ఉంటున్నట్లు వృద్ధురాలు చెప్పింది. దీంతో పెదజాలరిపేట ప్రెసిడెంట్ రాముకు వివరాలు అందజేశారు.

అతను చంద్రరావు చిరునామా తెలుసుకుని వృద్ధురాలిని వారికి అప్పగించినట్లు ఏయూటీడీ ప్రతినిధి జ్యోతిర్మయి తెలిపారు.

పేదల పెన్నిధి.. సంక్షేమ సారథి

- సీఎం జగన్ చేసిన అభివృద్ధి.. సంక్షేమమే మమ్మల్ని గెలిపిస్తాయి
- చంద్రబాబు బూటకపు హామీలను ప్రజలను నమ్మరు
- 32వ వార్డు పర్యటనలో ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్



ప్రచారంలో భాగంగా వచ్చిన వాసుపల్లికి హారతులిస్తున్న మహిళలు



32వ వార్డులో ప్రచారం చేస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్, మూలే రామిరెడ్డి తదితరులు

అల్లిపురం : పేదల అభివృద్ధే జగనన్న లక్ష్యమని దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 32వ వార్డు పార్టీ ప్రతినిధి మూలే రామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఆయనతో పాటు రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ, రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వడ్డాది మధుసూదన్ పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా చెరువుగట్టు, మార్కెట్ రోడ్డు, అమ్మవారివీధి తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా వాసుపల్లికి మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటమిని ముందే ఒప్పుకున్న జనసేన కేవలం 21 సీట్లకే పరిమితం అయిందన్నారు. హామీలు తుంగలో తొక్కిన బీజేపీతో జత కట్టిన టీడీపీ, జనసేన పార్టీలకు ఓటమి తప్పదన్నారు. ఆ పార్టీలను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనే తమను గెలిపిస్తుందన్నారు. జాన్‌వెస్లీ మాట్లాడుతూ వాసుపల్లి గణేష్‌కుమార్ దక్షిణలో హ్యాట్రిక్ కొడతారని ప్రజల ఆశీస్సులే చెబుతున్నాయన్నారు. కార్యక్రమంలో వార్డు నాయకులు సురపతి అప్పన్న, కొటాన్ల రమేష్, కోటి, బంగారమ్మ, దేవ, బాబులు శ్రీను, గరికిన ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.



వాసుపల్లిని ఆలింగనం చేసుకుంటున్న వృద్ధుడు

గద్దెనెక్కేందుకు గడ్డి తినడమే బాబు లక్ష్యం



ప్రచారంలో చిన్నారిని ఎత్తుకున్న వాసుపల్లి


గద్దెనెక్కేందుకు గడ్డి తినడమే చంద్రబాబు లక్ష్యమని దక్షిణ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ ఎద్దేవా చేశారు. సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడానికి బాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సీఎం జగన్‌కు వస్తున్న ఆదరణకు తట్టుకోలేక అర్థం పర్థం లేని విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ అందజేస్తున్న సంక్షేమాలతో రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని విమర్శించిన చంద్రబాబు తమ హామీలనే కాపీ కొట్టి ప్రజలకు ఇస్తామని చెప్పినప్పుడు రాష్ట్రం శ్రీలంక కాదా? అని ప్రశ్నించారు. ఓటమి భయంతో బాబు అండ్ కో ఏదేదో మాట్లాడుతూ.. సాధ్యం కాని హామీలు గుప్పిస్తున్నారని విమర్శించారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని.. మంచి చేసేదెవరో వాళ్లకు బాగా తెలుసన్నారు.

ప్రచార పర్వం

ఈ నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీలక్ష్మి, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్‌ను గెలిపించాలని నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. సోమవారం గడప గడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.




నీలమ్మ వేపచెట్టు దేవస్థానం చైర్‌పర్సన్ బోర విజయలక్ష్మి ఆధ్వర్యంలో వార్డులో బంగారుమెట్ట, వెంకటేశ్వరమెట్ట, నీలమ్మ వేపచెట్టు ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు, అభిమానులు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు.



36వ వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరీజోన్స్, వార్డు నాయకుడు మాసిపోగు రాజు సోమవారం పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డు పరిధి గాంధీపేటలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు.

–అల్లిపురం/జగదాంబ/దాబాగార్డెన్స్



35వ వార్డు ఇన్‌చార్జి అలపన కనకరెడ్డితో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ తనయుడు సాకేత్ గోవింద్ పండావీధి, పూర్ణామార్కెట్ ప్రాంతాల్లో ప్రచారం చేశారు.



వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపు కోరుతూ ఎన్ఆర్ఐ బృందం సోమవారం రాత్రి జగదాంబ జంక్షన్, లేపాక్షి, పూర్ణామార్కెట్, సూర్యాబాగ్ తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో పిల్లి సంతోష్‌రెడ్డి (సింగపూర్), సీహెచ్ వేణు (కెనడా), అస్లాం బేగ్ (అట్లాంట), రామిరెడ్డి (యూఎస్ఏ) పాల్గొన్నారు.